అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
1
శనివారం 26 ఆగస్టు 2023

పేద వైద్య విద్యార్థికి బాల్క సుమన్ ఆర్థికసాయం

నవతెలంగాణ-కోటపల్లి

ఎమ్మెల్యే బాల్క సుమన్ మరోసారి మంచి మనసు చాటుకున్నారు. వైద్య విద్యార్థికి లక్ష రూపాయల ఆర్థిక సాయం చేసి చదువుకు భరోసా ఇచ్చారు. రొయ్యలపల్లి గ్రామానికి చెందిన కొండగుర్ల సుమంత్‌కు ఎంబీబీఎస్ సీటు రాగా ఆర్థిక స్తోమత లేక దాతల సాయం కోరాడు. ఎమ్మెల్యే బాల్క సుమన్ ముందుకొచ్చి లక్ష రూపాయల చెక్కును శుక్రవారం అందించారు. తనకు స్పందించి ఆర్థికసాయం చేసినందుకు ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు రుణపడి ఉంటానని వైద్య విద్యార్థి కొండగుర్ల సుమంత్ పేర్కొన్నాడు.



గల్ఫ్ కార్మికునికి ఆర్థికసాయం

జన్నారం : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండలంలోని కవ్వాల్ గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికుడు గొల్లపల్లి సాయిలు తండ్రి గొల్లపల్లి రాజాగౌడ్ కుటుంబానికి గల్ఫ్ కార్మిక సంక్షేమ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం రూ.11వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా గల్ఫ్ కార్మిక సభ్యులు మాట్లాడుతూ గల్ఫ్ కార్మికులకు ఎలాంటి ఆపద వచ్చిన వారికి వెన్నంటే ఉంటామన్నారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ఏ ప్రభుత్వాలు కూడా ఇప్పటివరకు సాయం చేసిన పాపాన పోలేదన్నారు. గల్ఫ్ కార్మికులకు రూ.500కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటు చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గల్ఫ్ కవ్వాల్ కార్మికుల సంక్షేమ సమితి కార్యదర్శి పుల్ల శేఖర్, రాజలింగు, పిల్లవేని శ్రీనివాస్ పాల్గొన్నారు.



తుతూమంత్రంగా సామాజిక తనిఖీ ప్రజావేదిక

- ప్రతి జీపీలో అవకతవకలు
- మండల వ్యాప్తంగా తేలిన కోటి వరకు అక్రమాలు



నవతెలంగాణ-కెరమెరి

రెండేళ్లలో మండలంలోని వివిధ గ్రామపంచాయతీలో చేపట్టిన ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు చోటు చేసుకున్నట్లు సామాజిక తనిఖీ బృందం సభ్యులు తేల్చారు. రెండున్నర ఏళ్లపాటు జరిగినటువంటి అవకతవకలను సామాజిక తనిఖీ బృందం సభ్యులు గుర్తించి గురువారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సామాజిక ప్రజా వేదికలో గ్రామపంచాయతీల వారిగా వివరించారు. రాత్రి 9వరకు సామాజిక ప్రజా వేదిక కొనసాగింది. ఉధిహామీ ద్వారా మండలంలో డిసెంబర్ 2021 జనవరి నుండి మార్చి 2023 వరకు చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ బృందం వారం రోజులుగా గ్రామపంచాయతీలలో సోషల్ ఆడిట్ నిర్వహించి గ్రామసభలు నిర్వహించారు. సోషల్ ఆడిట్ లో జరిగిన అవకతవకలను గురువారం సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమంలో ఎస్ఆర్పీలు జీపీల వారీగా చదివి వినిపించారు. 31జీపీలలో సుమారు 8398 జాబ్ కార్డులున్నాయి. 16,141మంది కూలీలు ఉండగా మొత్తం 1618 పనులు చేపట్టారు. కెరమెరి జీపీలో ఉపాధి హామీలో వివిధ రకాల పనులకు 4.78కోట్ల పనులు చేయగా 67లక్ష రూపాయలయ్యాయి. మిగతా జీపీలలో 20లక్షల తేడా వచ్చినట్లు తనిఖీ బృందం సభ్యులు తేల్చారు. మండల పరిధిలో జోడేఘాట్ గ్రామంలో 15వేల మొక్కలు నాటినట్లు రికార్డుల్లో చూపుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో కేవలం 1500 మొక్కలే ఉన్నట్లు గుర్తించారు. 15 వేల మొక్కలకు మూడు నెలలపాటు ట్యాంకర్ ద్వారా నీరు పట్టించినట్లు రికార్డులో చూపెట్టి రూ.1.62లక్షలు రికార్డుల్లో నమోదు చేశారు.

జోడేఘాట్‌లోనే కాకుండా అనేక గ్రామాల్లో

చేసిన పనులలో కొలతల్లో తేడాలు ఉన్నాయని, మస్టర్ ముగిశాక కూడా చెల్లింపులు జరిపారని సామాజిక బృందం సభ్యులు వేదిక దృష్టికి తీసుకొచ్చారు. చేయని పనులకు పనిచేసినట్టుగా చెల్లింపులు చేపట్టినట్టు గుర్తించారు. కేలి-కే గ్రామంలో పనులకు హాజరు కానీ వారికి పనులకు హాజరైనట్టు చెల్లింపులు చేపట్టారు. ఇలా ప్రతి గ్రామపంచాయతీలో సైతం ఉపాధికు పనులకు హాజరు కానటువంటి వారికైన పనులకు హాజరైనట్టు వంద రోజులపాటు బిల్లులు చెల్లింపులు చేసినట్టు గుర్తించారు. కెరమెరి, సాంగ్వి, అంతాపూర్‌తో పాటు మిగతా జేపీలలో అవకతవకలు జరిగినట్లు సామాజిక బృందం సభ్యులు గుర్తించారు. 2001 నుండి 2003 వరకు హరితహారంలో భాగంగా వివిధ గ్రామపంచాయతీలో నాటిన మొక్కలు పెద్ద మొత్తంలో క్షేత్ర స్థాయిలో లేనటువంటి విషయాన్ని సామాజిక తనిఖీ బృందం సభ్యులు గుర్తించారు. సామాజిక ప్రజావేదిక సందర్భంగా డిఆర్డిఓ సురేందర్ మాట్లాడుతూ తనిఖీ బృందం క్షేత్ర స్థాయిలో పరిశీలించి పూర్తి వివరాలు నిర్ధారించి వెల్లడిస్తామని చెప్పడం కొసమెరుపు .ఉపాధి కూలీలలకు సక్రమంగా కూలీ డబ్బులు చెల్లించడంతోపాటు ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేయడానికి వీలులేదని పేర్కొన్నారు. ఏడాదికి ఒకసారి ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించాల్సి ఉండగా గురువారం ఏర్పాటు చేసిన ప్రజావేదికకు సర్పంచులు, టెక్నికల్ అసిస్టెంట్లు, మేట్లు మాత్రమే హాజరయ్యారు. మండల వ్యాప్తంగా 52 గ్రామాలు ఉన్నప్పటికీ ఏ గ్రామం నుండి కూడా కనీసం ఇద్దరు చొప్పున ప్రజలు హాజరు కాకపోవడం గమనార్హం. కార్యక్రమంలో అంబుడ్స్‌మెన్ సాయిశ్రీ, క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ రమేష్, అధికారులు కృష్ణమూర్తి, సాయిలు, ఎంపీపీ పెందూరు మోతిరామ్ జడ్పిటిసి సెడ్మకి దృపతబాయి, వైస్ ఎంపీపీ సయ్యద్ అబ్దుల్ కలాం, ఉపసర్పంచ్ నిసార్, సర్పంచులు కుమరం జ్ఞానేశ్వర్, కావుడే తులసిరాం, డిఆర్పీలు, విఎస్ఏలు పాల్గొన్నారు.

మండల్ కమిషన్ సిఫారసులు పూర్తిగా అమలు చేయాలి

- మంచిర్యాలలో ఘనంగా బీపీ మండల్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-హాజీపూర్

దేశంలో మెజార్టీ వర్గమైన బీసీ ప్రజలకు రిజర్వేషన్ హక్కును అందించిన బీపీ మండల్ దేశ చరిత్రనే మార్చేసిన మహా నాయకుడుగా నిలిచిపోయాడని వివిధ సామాజిక న్యాయ సంఘాల నాయకులు పేర్కొన్నారు. బీసీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం మంచిర్యాలలో బిందెశ్వరి ప్రసాద్ మండల్ 105వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. దేశంలో రెండు వేల యేళ్ల పాటు కొనసాగిన కుల వ్యవస్థ కారణంగా వివక్షకు గురైన వర్గాలకు సామాజిక న్యాయం అందించిన నిజమైన దేశభక్తుడు మండల్ అని పేర్కొన్నారు. నాడు ఆధిపత్య వర్గాల ఒత్తిళ్లకు తలొగ్గకుండా మెజార్టీ వర్గాలకు దక్కాల్సిన సామాజిక వాటాను అందించిన మండల్ సాహసాన్ని నేటి కాలపు ప్రజలందరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. మండల్ కమిషన్ అందించిన సిఫారసులను అమలు చేసి బీసీ వర్గాలకు సామాజిక న్యాయం అందించిన మహనీయుడు విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ అని వారు పేర్కొన్నారు. నేటి కాలపు ప్రజలు మండల్ మహనీయుడు అందించిన స్ఫూర్తిని మరింత ముందుకు తీసుకుపోవాలని పేర్కొన్నారు. మండల్ కమిషన్ సిఫార్సులు పూర్తిగా అమలు చేసి బీసీల సంక్షేమానికి ప్రభుత్వాలు నిర్దిష్ట చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బీసీ జనగణనను సాధించే దిశలో రాబోయే రోజుల్లో మరిన్ని పోరాటాలు చేపడతామని తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గంలో బీసీ ప్రతినిధినే ఎమ్మెల్యేగా గెలిపించుకునే చైతన్యం జిల్లాలోని ప్రజలలో రావాలని కోరారు. కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక కన్వీనర్ వడ్డేపల్లి మనోహర్, సామాజిక న్యాయవేదిక కన్వీనర్ రంగు రాజేశం, సీనియర్ బీసీ నాయకులు కనుకుంట్ల మల్లయ్య, తులా మధుసూధన్, సీనియర్ న్యాయవాది కర్రె లచ్చన్న, మేరు సంఘం నాయకులు మాడిశెట్టి విశ్వం, పద్మశాలి సంఘం నాయకులు చలమల్ల అంజయ్య, అఖిల గాండ్ల తెలికుల సంఘం జిల్లా అధ్యక్షులు బుద్ది చంద్రమౌళి, కురుమ సంఘం జిల్లా నాయకులు సమ్ము రాజయ్య, శ్రీనివాస్, వేణుమాధవ్ పాల్గొన్నారు.

పంట పొలాలను ధ్వంసం చేసిన పశువులు
న్యాయం చేయాలంటూ యువకుల నిరసన



నవతెలంగాణ - బెజ్జూర్

ఆరుగాలం కష్టపడి పండిస్తున్న పంట ఏపుగా పెరుగుతున్న తరుణంలో పంట పొలాల్లో గేదెలు, ఆవులు చేరి పంటనంతా నాశనం చేస్తుండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పలుమార్లు గ్రామ పంచాయతీ సిబ్బందికి తెలిపినప్పటికీ పశువులను అదుపు చేయలేకపోవడంతో పంట పూర్తిగా పశువుల మేతకు గురవుతుందని రైతులు, యువకులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. పంటను నాశనం చేసిన గేదెలు, ఆవులను బంజరుదొడ్డిలో పెట్టగా వాటిని సంబంధిత యజమానులు తీసుకెళ్తున్నారని, దీంతో తమకు అన్యాయం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పంట పొలాలను నాశనం చేస్తున్నా చర్యలు తీసుకోకపోవడంతో పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్ఐ విక్రమ్ స్పందించి గేదెల యజమానులు, రైతులతో మాట్లాడారు. గ్రామ పంచాయతీ పరిధిలో పరిష్కరించుకోవాలని సూచించడంతో గ్రామ పంచాయతీలో యువకులు, రైతులు, గేదెల యజమానులు ఒక ఒప్పందానికి వచ్చారు. పంట నష్టం చేసిన గేదెకు రూ.5వేల జరిమానా విధించాలని, మరోసారి పంట నష్టం చేస్తే గేదెలను వేలం వేస్తామని సర్పంచ్ అన్సర్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ మేరకు ఒప్పందానికి అనుగుణంగా జరిమానా చెల్లిస్తామని గేదెల యజమానులు హామీ ఇవ్వడంతో వివాదం సద్దుమణిగింది.

రాజేశ్వర్‌రావును సన్మానించిన పాస్టర్లు

హాజీపూర్ : క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన డి.రాజేశ్వర్‌రావును జిల్లా ఐపిఏయంఆర్ అసోసియేషన్ నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. శుక్రవారం రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని గృహకల్ప కార్యాలయంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఐపిఎయంఆర్ అసోసియేషన్ అధ్యక్షుడు రెవ ఆర్.ఐజయ్య, సెక్రటరీ పాస్టర్ యస్.సామ్యేల్, ట్రెజరర్ పాస్టర్ జూనియా కన్నూరి , పాస్టర్ జాన్ ప్రసాద్, పాస్టర్ స్వామి జాకబ్, పాస్టం స్టాలిన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ టికెట్‌కు వినోద్‌నాయక్ దరఖాస్తు



నవతెలంగాణ-జన్నారం

ఖానాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్‌కు ఏఐసీసీ రీసెర్చ్ డిపార్ట్మెంట్ రాష్ట్ర కోఆర్డినేటర్, మండల వాసి వినోద్ నాయక్ దరఖాస్తు చేసుకున్నాడు. ఈ సందర్భంగా వినోద్ నాయక్ మాట్లాడుతూ 2007లో ఎన్ఎస్‌యుఐ నుండి రాజకీయ ప్రస్థానం ప్రారంభించి జాతీయ ప్రతినిధిగా ఎంపికయ్యాయని తెలిపారు. తరువాత పీసీసీ గిరిజన విభాగంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చేసి తదనంతరం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో సభ్యునిగా రీసెర్చ్ డిపార్ట్మెంట్‌లో పని చేస్తున్నానని తెలిపారు. నిత్యం విద్యార్థుల సమస్యలపై పోరాటం చేస్తున్నానన్నారు. రాష్ట్ర నాయకుల మద్దతుతో ఈ సారి తప్పకుండా ఎమ్మెల్యే టికెట్ తనకే వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

కాగజ్‌నగర్ : సిర్పూర్(టి) నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రావి శ్రీనివాస్ దరఖాస్తును శుక్రవారం గాంధీభవన్‌లో అందించారు. ఆయన తరఫున కుమారుడు రావి శ్రీసాయి ఓంకార్ దరఖాస్తు అందించారు. ఇది వరకే ఈ నియోజకవర్గం నుండి పోటీ చేసేందుకు కోరళ్ల కృష్ణారెడ్డి కూడా తన దరఖాస్తు అందించారు.

బెజ్జూర్ : సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వం కోసం శుక్రవారం గాంధీభవన్‌లో కృష్ణారెడ్డి దరఖాస్తును అందజేశారు. దరఖాస్తుల స్వీకరణ చివరి రోజు కావడంతో కాంగ్రెస్ నుండి అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్నట్టు తెలిపారు.

ఎమ్మెల్యేకు సన్మానం

నవతెలంగాణ - కౌటాల

ఇటీవల సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల జాబితాలో సిర్పూర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పేరు ఉన్న విషయం తెలిసిందే. మొదటి సారిగా ఎమ్మెల్యే కౌటాలకు రావడంతో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆయన నివాసంలో పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో సన్మానించారు.

సమస్యలు పరిష్కరించాలని మీ సేవ నిర్వాహకుల వినతి



నవతెలంగాణ-జన్నారం

సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం మీసేవ నిర్వాహకులు తహసీల్దార్ వనజారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమీషన్లు పెంచాలని, ప్రతి మీసేవ వ్యక్తి కుటుంబానికి హెల్త్ కార్డు మంజూరు చేయాలని కోరారు. ఎంసీ ఫీజు రద్దుచేసి స్టేషనరీ పేపర్ ఉచితంగా పంపిణీ చేయాలని కోరారు. కార్యక్రమంలో మీసేవ నిర్వాహకులు గుండా పవన్‌కుమార్, గోలి భానుచందర్, గోనె సత్యం, మౌలానా, అజయ్, మనోజ్, తిరుపతి, ఇమ్రాన్, అరుణ్ పాల్గొన్నారు.

భీమిని : మీసేవ నిర్వహణలో సమస్యలు పరిష్కరించాలని యజమానులు తహసీల్దార్ విశ్వప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీసేవ ద్వారా 2017 డిసెంబర్ నాటికి 10 కోట్ల లావాదేవీలు జరగటంతో ఐటీ రంగానికి కేంద్ర స్థాయిలో గుర్తింపు వచ్చిందన్నారు. కానీ 10 కోట్ల లావాదేవీలు చేసిన వారికి ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. మీసేవ కుటుంబ సభ్యులకు హెల్త్ ఇన్సూరెన్స్ వర్తింపచేయాలని, ఆర్‌ఓఆర్ సర్వీసెస్‌లు పునరుద్దరించాలని కోరారు. కార్యక్రమంలో మీసేవ నిర్వాహకులు సంతోష్, రాజ్‌కుమార్, రమేష్ పాల్గొన్నారు.

కాసిపేట : డిప్యూటీ తహసీల్దార్ మాణిక్‌రావుకు మీసేవ నిర్వాహకులు వినతిపత్రం అందించారు. తెలంగాణ రాష్ట్ర మీ సేవ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు మీసేవ నిర్వాహకులు సమస్యలపై వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో మండల మీ సేవ కేంద్ర నిర్వాహకులు రాకేష్, మహేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి



నవతెలంగాణ - కౌటాల

బీఆర్ఎస్‌తోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. పెంచిన పింఛన్‌ను ఎమ్మెల్యే మండల కేంద్ర గ్రామ పంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ వికలాంగులకు రూ.4016 పింఛన్ పెంచి వెంటనే వాటిని మంజూరు చేయడం గొప్ప విషయమన్నారు. అదేవిధంగా వృద్ధులు, వితంతువుల పెన్షన్లను కూడా త్వరలోనే రూ.3016కు పెంచనున్నట్టు తెలిపారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెన్షన్ ఇవ్వడం లేదని, కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే పెన్షన్ ఇస్తున్నారన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎంత అభివృద్ధి చెందిందని ప్రశ్నించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇంత పెన్షన్ ఇవ్వడం లేదని, గతంలో మన రాష్ట్రాన్ని పరిపాలించిన టీడీపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు కేవలం రూ.200 పెన్షన్ ఇచ్చి చేతులు దులుపుకుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఏ ఒక్కరికి తక్కువ కాకుండా అందరికి అండగా నిలుస్తున్నామన్నారు. మండలంలో 410 మంది వికలాంగులకు రూ.4016 పింఛన్ ఇవ్వనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పౌజ్జెల మౌనీష్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కుమురం మాంతయ్య, కోఆప్షన్ సభ్యుడు అజ్మత్ అలీ, మొగడ్‌దగడ్ ఎంపీటీసీ బొమ్మకంటి మనీష్, కార్యదర్శి సాయికృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

బీఎస్పీ, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుండి బీఆర్ఎస్‌లో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సమక్షంలో ఆయన నివాసంలో చింతలమానేపల్లి మండలం దిందా గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే కోనప్ప బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇందులో చింతలమానేపల్లి ఎంపీపీ డుబ్బుల నానయ్య, దోకె నారాయణ ఉన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

నవతెలంగాణ-జైపూర్

పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని కర్ణాటక ఎమ్మెల్సీ కేశవ్ ప్రసాద్ సూచించారు. బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కిరణ్‌గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం షెట్‌పల్లి గ్రామంలో నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఎమ్మెల్యే ప్రవాస్ కార్యక్రమంలో భాగంగా సమావేశమైన మండల పరిధిలో బీజేపీ పరిస్థితి, బూత్ కమిటీలు, పార్టీ పరమైన చేపడుతున్న కార్యక్రమాలు అడిగి తెలుసుకున్నారు. బూత్ స్థాయి నుండి పార్టీ బలోపేతం చేయడం కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు నూతనోత్తేజంతో పని చేయాలని సూచించారు. దీనికి ముందు పార్టీ నాయకులతో కలిసి వేలాల మల్లికార్జున స్వామిని దర్శించుకున్న కేశవ్ ప్రసాద్‌తో పాటు మండల అధ్యక్షులు విశ్వంబర్‌రెడ్డి, బీజేపీ నాయకులు మాజీ ఎంపీ సొతుకు సంజీవ్‌రావు, ఆరుముళ్ల పోచం, అక్కల రమేశ్, డేగ నగేష్, బల్ల వెంకటేశం, చేగొండ శ్రీనివాస్ యాదవ్, ప్రశాంత్ గౌడ్, రాజేష్, సతీష్, మధూకర్, బేతు విజయ్, వినోద్ పాల్గొన్నారు.

ఓటు వినియోగంపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ - దహెగాం

ఓటు వేసే విధానంపై ప్రతి ఒక్క ఓటరు అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ కవిత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఈవీఎం, వీవీప్యాట్‌ల ద్వారా ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేయించుకోవాలని సూచించారు. ఏ ఒక్కరు కూడా ఓటు వినియోగం పట్ల నిర్లక్ష్యం వహించరాదని, రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ప్రతి ఒక్కరి జన్మహక్కు అని అన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ ప్రకాష్, ఆర్ఐలు శృతి, నాందేవ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజన మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

గిరిజన మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా ప్రయత్నాలు చేస్తున్నట్లు ఎస్పీ సురేష్ కుమార్ తెలిపారు. పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా తిర్యాణి మండలం గడలపెల్లిలో మహిళలకు ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ఉచిత శిక్షణ కేంద్రం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మహిళలు ఎవరిపై ఆధారపడకుండా స్వయం ఉపాధి పొంది, ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో టైలరింగ్ శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే వారి పిల్లల భవిష్యత్తు ఎంతో బాగుపడుతుందన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం మూడు నెలలు కొనసాగుతుందని పేర్కొన్నారు. తిర్యాని, జైనూర్‌లో త్వరలో ఉచిత మగ్గం వర్క్ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. అనంతరం టైలరింగ్ శిక్షకురాలు గీతను, జిల్లా రాయి సెంటర్ అధ్యక్షులు కుర్సెంగ మోతిరాంను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ(అడ్మిన్) అచ్చేశ్వర్‌రావు, ఆసిఫాబాద్ డిఎస్పి శ్రీనివాస్, రెబ్బెన సిఐ అల్లం నరేందర్, తిర్యాణి ఎస్ఐ రమేశ్, సర్పంచ్ గుణవంతరావు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలు ఎండగట్టాలి



నవతెలంగాణ-జైపూర్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు ఎండగట్టాలని ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి సారయ్య అన్నారు. శుక్రవారం ఇందారం-1ఏ గని పిట్ కార్యదర్శి చింతల నవీన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదాతో కలిసి మాట్లాడారు. రానున్న రోజుల్లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుని ఉద్యమాలు ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. డిప్యూటీ ప్రధాన కార్యదర్శి వీరభద్రయ్య మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అనేక హక్కులు సాధించిందని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఎందరో కార్మిక నాయకులు అమరులయ్యారని తెలిపారు. బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా మాట్లాడుతూ గుర్తింపు సంఘం అని చెప్పుకుంటున్న నాయకులు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో విఫలమయ్యారని పేర్కొన్నారు. ఈ నెల 25,26,27 తేదీల్లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనిన్ 16వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పేర్కొన్నారు. 25న గోదావరిఖని చౌరస్తాలో సాయంత్రం నాలుగు గంటలకు కార్మికులతో కలిసి బల ప్రదర్శన, బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రీజినల్ కార్యదర్శి అఫ్రోజ్‌ఖాన్, గని ఫిట్ ఉప కార్యదర్శి సత్తయ్య, మైనింగ్ స్టాఫ్ నాయకులు ఇక్బాల్ హుస్సేన్, రాములు, విజయ్‌కుమార్, వెంకటేష్, సురేష్‌బాబు, రమేష్, శంకరయ్య, వెంకటస్వామి పాల్గొన్నారు.

ఏఎన్ఎంల నిరసన దీక్షలో వరలక్ష్మి వ్రతం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

నేషనల్ హెల్త్ మిషన్ పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలు తమ సమస్యల పరిష్కారం కోసం ఏఐటియుసి ఆధ్వర్యంలో తొమ్మిది రోజులుగా సమ్మె చేస్తున్నారు. శుక్రవారం 10వ రోజు కలెక్టరేట్ ఎదుట వరలక్ష్మి వ్రతంతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు దివాకర్ మాట్లాడుతూ రెండో ఎఎన్ఎంలు పది రోజులుగా సమ్మె చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే స్పందించి నియామకం కోసం ఇచ్చిన నోటిఫికేషన్ రద్దుచేసి, బేషరతుగా ద్వితీయ శ్రేణి ఏఎన్ఎంల సర్వీస్ రెగ్యులరైజ్ చేయాలన్నారు. అప్పటి వరకు సమ్మె ఆపేది లేదని హెచ్చరించారు. సమ్మెలో భాగంగా ఏఎన్ఎంలు చేసిన వరలక్ష్మీ వ్రతంతో కలెక్టరేట్ ఎదుట పండుగ వాతావరణం నెలకొంది. సమ్మెకు ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఆత్మకూరు చిరంజీవి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంల యూనియన్ రాష్ట్ర నాయకురాలు వసంత, జిల్లా అధ్యక్షురాలు సంతోషి, జిల్లా ప్రధాన కార్యదర్శి పుణ్యవతి, ఉపాధ్యక్షులు భాగ్య, రజిని, ప్రచార కార్యదర్శి కమల, భూదేవి, ప్రమీల, కోశాధికారి సునీత, నాయకులు తిరుమల, మీనా, రాధ, పద్మ, సునీత, రాజేశ్వరి పాల్గొన్నారు.

చలో హైదరాబాద్ పోస్టర్ విడుదల

నవతెలంగాణ - కౌటాల

మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ కార్యాలయం ప్రాంగణంలో ఉపాధ్యాయులు చలో హైదరాబాద్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు శివాజీ మాట్లాడుతూ సీనియార్టీ ఆధారంగా కాకుండా స్థానికతకు ప్రాధాన్యత ఇస్తూ ఉద్యోగ ఉపాధ్యాయులను నూతన జిల్లాలకు కేటాయించాలని కోరుతూ 317 జీవో బాధిత ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు ఈ నెల 27న ఇందిరాపార్కులో తలపెట్టే సమ్మెకు భారీ ఎత్తున తరలిరావాలన్నారు. కార్యక్రమంలో అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు పింఛన్ అందజేసిన సర్పంచ్

నవతెలంగాణ - పెంచికల్‌పేట్

తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగుల పింఛన్‌ను పెంచిన సందర్భంగా మండలంలోని లోడ్‌పెల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ జాజిమొగ్గ శ్రీనివాస్ దివ్యాంగులకు మంజూరైన రూ.4016 పెరిగిన పింఛన్‌ను అందజేశారు. కార్యక్రమంలో డీపీఎం రాధకృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్

శనివారం 26 ఆగస్టు 2023

పదవీ విరమణ పొందుతున్న అధికారులకు సన్మానం

నవతెలంగాణ-నస్పూర్

చీఫ్ మెడికల్ ఆఫీసర్ బి వెంకటేశ్వరరావు ఆగస్టు 31న పదవి విరమణ పొందుతున్న సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ వెంకటేశ్వరరావు 32 సంవత్సరాలు సింగరేణి సంస్థలో ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణలో తమ వంతు కృషి చేశారని గుర్తు చేశారు. పదవీ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యం, అష్టైశ్వర్యాలతో తులతూగాలని కోరారు. 31న పదవి విరమణ పొందుతున్న డీజీఎం సివిల్ శివరావుని ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి, వైద్య సిబ్బంది ఆర్కే8 డిస్పెన్సరీలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం నాయకులు ఏవీ రెడ్డి, అబ్దుల్ ఖాదిర్, ఏజీఎం ఫైనాన్స్ మురళీధర్, డిజిఎం పర్సనల్ అరవింద రావు, డీవై సీఎంఓ డాక్టర్ రమేష్ బాబు, ప్రాజెక్టు ఇంజనీర్ చంద్రశేఖర్, క్వాలిటీ మేనేజర్ కె వెంకటేశ్వరరెడ్డి, డీజీఎం సివిల్ ఆనంద్ కుమార్, ఎన్విరాన్మెంటల్ ఆఫీసర్ హనుమాన్‌గౌడ్ పాల్గొన్నారు.

ఎంఐఎం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు సన్మానం

నవతెలంగాణ - కాసిపేట



ఏఐఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యను సన్మానించారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మూడోసారి ప్రకటించిన సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎంఐఎం మండల అధ్యక్షుడు ఎండీ అలీ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం మండల అధ్యక్షుడు ఎండీ అలీ, నాయకులు అశ్రఫ్, అయాజ్, హసన్ చౌస్, దేవాపూర్ మజీద్ ప్రెసిడెంట్ ఖైరత్ హుస్సేన్ పాల్గొన్నారు.

అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల శాంతియుత నిరసన

- చైర్మన్, కమిషనర్‌కు సమ్మె నోటీసు అందజేత



నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో వివిధ విభాగాలలో పని చేస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు శుక్రవారం నుండి శాంతియుత నిరసనకు శ్రీకారం చుట్టారు. తమను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ వీరు ఈ నెల 31 వరకు విధులు నిర్వహిస్తూనే నిరసన చేపట్టనున్నారు. ప్రభుత్వం నుండి స్పందన లేనిపక్షంలో సెప్టెంబర్ ఒకటో తేదీ నుండి నిరవధిక సమ్మె చేపడుతామని తెలియచేస్తూ శుక్రవారం సమ్మె నోటీసును మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్, కమిషనర్ అంజయ్యకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఔట్‌సోర్సింగ్ మాట వినపడదని, అందరినీ రెగ్యులర్ చేస్తామని చెప్పిన సీఎం కేసీఆర్ ఆ మాటను నిలబెట్టుకోలేదని అన్నారు. తాము 15 నుండి 20 ఏళ్లుగా ఔట్‌సోర్సింగ్‌లోనే కొనసాగుతున్నట్లు తెలిపారు. వెంటనే తమను రెగ్యులర్ చేయాలని కోరారు.

యువకులకు వాలీబాల్ కిట్ అందజేసిన ఎస్ఐ

నవతెలంగాణ-చింతలమానేపల్లి

మండలంలోని అడేపల్లి గ్రామ యువకులకు శుక్రవారం ఎస్ఐ ఎస్.వెంకటేష్ వాలీబాల్ కిట్ అందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, క్రీడలతోపాటు చదువులో రాణించాలన్నారు. క్రీడలు మానసికోల్లాసాన్ని ఇస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంతోష్‌గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ పర్యటన

నవతెలంగాణ-మందమర్రి

సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ బి వెంకటేశ్వర్లు మందమర్రి ఏరియాలో శుక్రవారం పర్యటించారు. ఈ నెల పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏరియా జీఎం మనోహర్ అధికారులతో కలిసి ఘనంగా సన్మానించారు. సీఎంఓగా వెంకటేశ్వర్లు చేసిన సేవలను జీఎం మనోహర్, ఉన్నతాధికారులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం(ఈఅండ్ఎం) నాగరాజు, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏఎస్ఓ రవీందర్, డివైసీఎంఓ డాక్టర్ ఉష, ఐఈడి డీజీఎం రాజన్న, జీఎం కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

బతికించాలని తల్లి మృతదేహంతో చర్చికి..

నవతెలంగాణ - కాసిపేట

బెల్లంపల్లి, సోమగూడెం కల్వరీ మినిస్ట్రీస్ చర్చ్ వద్దకు పాస్టర్ ప్రేయర్ చేస్తే తన తల్లి బతుకుతుందని నమ్మకం ఉందంటూ ఏపీ ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి మృతదేహాన్ని తీసుకొచ్చాడు. స్థానికుల కథనం మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజమండ్రి ప్రాంతానికి చెందిన వ్యక్తి తన తల్లి అనారోగ్యంతో ఉండడంతో హైదరాబాద్ ఆసుపత్రికి తీసుకువచ్చి చికిత్స చేయించాడు. అయినా ఫలితం లేకపో మృతి చెందింది. దీంతో కల్వరీ చర్చ్ ప్రవీణ్ పాస్టర్ ప్రేయర్ చేయిస్తే బతికుతుందనే నమ్మకంతో హైదరాబాద్ నుంచి అంబులెన్స్‌లో తల్లి మృతదేహాన్ని కొడుకు చర్చికి తీసుకువచ్చాడు. కల్వరీ చర్చ్‌లో ఎన్నో అద్భుతాలు జరుగుతున్నట్లు టీవీల్లో చూస్తున్నామని, పాస్టర్‌పై నమ్మకం ఉందని, ప్రేయర్ చేయిస్తే బతుకుతుందనే నమ్మకంతో తీసుకువచ్చినట్లు మృతురాలి కొడుకు తెలిపారు. దీంతో చర్చ్ నిర్వాహకులులోనికి అనుమతి ఇవ్వలేదు. దీంతో కాసేపు చర్చ్ ముందే ఉండి, తన తల్లికి ప్రేయర్ చేయాలని కోరగా అనుమతి ఇవ్వలేదు. దీంతో అందరూ నచ్చజెప్పడంతో వెనుదిరిగారు.

ఉచిత కంటి పరీక్ష శిబిరం

నవతెలంగాణ - కాసిపేట

మండలంలోని దేవాపూర్ గొంది సరోజమ్మ, బుచ్చన్న లయన్స్ విజన్ సెంటర్లో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ దేవాపూర్ ఓరియంట్ గోల్డ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరానికి వచ్చిన ఆయా గ్రామస్తులకు కంటి వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం చైర్ పర్సన్ గొంది వెంకటరమణ, వైద్యులు, స్థానికులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఎమ్మెల్యే ఆత్రం సక్కు రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తన కుమారుడు వినోద్ జన్మదినం సందర్భంగా ఆయనతో పాటు వెళ్లి సీఎం ఆశీస్సులు తీసుకున్నారు. వినోద్‌కు కేసిఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు అంశాలు వారి మధ్య చర్చకు వచ్చినట్లు తెలిసింది.

బాధితుడికి పరామర్శ

నవతెలంగాణ-కెరమెరి

మండలంలోని తుమ్మగూడ గ్రామానికి చెందిన తిరుపతి కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. గ్రామస్తులు ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, అనార్‌పల్లి సర్పంచ్ రాథోడ్ శేషారావు బాధితున్ని కలిసి పరామర్శించారు. ఆయన వెంట నాయకులు విజేష్, బల్వంత్ ఉన్నారు.

మెడికల్ కాంట్రాక్టు కార్మికులకు జీఓ 60 ప్రకారం వేతనాలివ్వాలి

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ సీహెచ్‌సీలో పని చేస్తున్న మెడికల్ కాంట్రాక్టు కార్మికులకు డీఎంఈ సర్క్యులర్ మరియు జీఓ 60 ప్రకారం వేతనాలివ్వాలని ఎఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగె ఉపేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఎఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం సీహెచ్‌సీ సూపరింటెండెంట్ శ్రీధర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్స్‌తో పాటు ఇతర సిబ్బంది గత ఏడాది కాలంగా చాలీచాలని వేతనాలతో జీవనం సాగిస్తున్నారని అన్నారు. డీఎంఈ సర్క్యులర్ ప్రకారం వీరికి రూ. 15,600 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కూడా కల్పించడం లేదని అన్నారు. ప్రతీ నెలా ఐదో తేదీలోగా వేతనాలు బ్యాంక్ ద్వారా చెల్లించాలని, గుర్తింపు కార్డులు, జాతీయ సెలవులు మంజూరు చేయాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐటీయూసీ జిల్లా కార్యవర్గసభ్యులు ఎండి రహీం, ఆసుపత్రి సిబ్బంది సాయికిరణ్, రాజేష్, ధనురాజ్, ఇమ్రాన్, శారద, భాగ్య, పుష్పలత, మీనాక్షి పాల్గొన్నారు.

ఆర్థిక చేయూతను సద్వినియోగం చేసుకోవాలి

- మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్



నవతెలంగాణ-నస్పూర్

జిల్లాలోని అల్ప సంఖ్యాక వర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న 100 శాతం రాయితీ రుణాల ఆర్థిక చేయూత కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, బెల్లంపల్లి మున్సిపల్ చైర్పర్సన్ జక్కుల శ్వేతతో కలిసి 100 శాతం రాయితీ రుణాల లబ్దిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మైనారిటీలకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 73 మంది అర్హులైన లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారని తెలిపారు. ఈ నిధుల వినియోగంపై పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని మంచిర్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో 39 మంది, బెల్లంపల్లి నియోజకవర్గ పరిధిలో 27 మంది, జన్నారం మండలంలో 7 మంది లబ్దిదారులను ఎంపిక చేసి చెక్కులు అందించడం జరిగిందని తెలిపారు. 2వ విడత కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా నియోజకవర్గానికి 120 మంది చొప్పున 360 మంది లబ్దిదారులను ఎంపిక చేసి వారం రోజులలోగా చెక్కులు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- ఎల్అండ్‌టి యాజమాన్యంతో చర్చలు విఫలం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్ డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలపై ఎల్ అండ్ టి అధికారి హరిప్రసాద్‌తో చర్చించారు. అధికారులు స్పందించకపోవడంతో కార్మికులు సమ్మె వైపు ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెల 5వ తేదీన కార్మికులకు వేతనాలు ఇవ్వాలన్నారు. పెండింగ్ వేతనాలను వెంటనే ఇవ్వాలని, జీవో 60 ను అమలు చేయాలని కోరినట్లు తెలిపారు. కార్మికుల తొలగింపులు వేధింపులను ఆపాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, సీనియారిటీ ఉన్న కార్మికులనే సూపర్వైజర్‌లుగా నియమించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కంపెనీ యాజమాన్యం, డిపార్ట్మెంట్ అధికారులు కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని, లేకపోతే సమ్మెకు సంబంధిత కంపెనీ యాజమాన్యం, డిపార్ట్మెంట్ బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ చర్చలలో సిఐటియు జిల్లా నాయకుడు రాజేందర్, మిషన్ భగీరథ కాంటాక్ట్ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి దుర్గం లింగయ్య, సురేష్, బాబాసాహెబ్, సంతోష్, బుద్దయ్య, హరీష్ బాలు, శ్రీకాంత్, బాలేష్, ఈశ్వర్ పాల్గొన్నారు.

జీవోలను వెంటనే గెజిట్ చేయాలి



నవతెలంగాణ-నస్పూర్

కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలపై విడుదల చేసిన జీవో 22ను గెజిట్ చేసి వేతనాలను సవరించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ సంఘం(సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సిహెచ్‌పిలో కాంట్రాక్ట్ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన గేట్ మీటింగ్‌లో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన పోరాటంలో తమ వంతు పాత్రను పోషించిన కాంట్రాక్టు కార్మికులకు, తెలంగాణ వచ్చిన తర్వాత కార్మికుల బతుకులు మారతాయని, అనేక కలలు కన్నా కాంట్రాక్టు కార్మికుల పరిస్థితి పాలకుల నిర్లక్ష్యం వల్ల బతుకులు గుదిబండగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి కనీస వేతనాల జీవోను పెరిగిన ధరలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం సవరించాల్సి ఉన్నా కాలయాపన చేస్తుందని ఆరోపించారు. ఇప్పుడు కార్మికులు పొందుతున్న వేతనాలు కూడా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పటి జీవోల ప్రకారమేనని పేర్కొన్నారు. రెండుసార్లు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అధికారంలోకి రాకముందు కాంట్రాక్టు కార్మికులు అంటే బానిస వ్యవస్థ అని, దాన్ని మొత్తంగా నిర్మూలిస్తామని ప్రగల్భాలు పలికిన పాలకులు, నేడు ఆ వ్యవస్థను పెంచుతూ, వారికి పని భద్రత లేకుండా చేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ముందే కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనాల జీవోలను గెజిట్ చేసి, వేతనాలు పెంచి కార్మికుల ఓట్ల కొరకు రావాలని లేకుంటే నాయకులను ప్రచారాలకు వస్తే అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైల్వే సైడ్, హౌజ్ కీపింగ్, బెల్ట్ క్లీనింగ్, సెల్ పికింగ్ కార్మికులు పాల్గొన్నారు.

బీసీల రిజర్వేషన్ పక్కాగా అమలు చేయాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

బీసీల రిజర్వేషన్ పక్కాగా అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేష్ అన్నారు. బీసీల రిజర్వేషన్ కోసం పోరాటం చేసిన బీహార్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బిందేశ్వర్ ప్రసాద్ మండల్ 104వ జన్మదినోత్సవం జిల్లా కేంద్రంలోని జిల్లా బీసీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ ఓబీసీలకు 27శాతం రిజర్వేషన్ బిపి మండల్ కృషి వల్లనే సాధ్యమైందన్నారు. అయినప్పటికీ బీసీల అభివృద్ధి పెద్దగా జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాధికారంతోనే బీసీల అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. దేశంలో బిసిల గురించి మొదటిసారిగా పోరాటం చేసిన వ్యక్తి బీపీ మండల్ అని అన్నారు. రాజకీయ జీవితం కాంగ్రెస్‌తో మొదలైనప్పటికీ బీసీల విషయంలో నాటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీతో విభేదించి జనతా పార్టీ నాయకులతో చేతులు కలిపిన మహనీయుడని అన్నారు. బిపి మండల్ పోరాటానికి ఆకర్షితులైన వీపీ సింగ్ భారత ప్రధాని అయిన తర్వాత బిపి మండల్ కమిషన్ సిఫార్సులను ఆమోదించి బీసీలకు 27శాతం రిజర్వేషన్ అమలు చేసేలా చూశారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఉన్న పార్టీలు రాజకీయంగా జనాభా ప్రాతిపదికన సీట్ల కేటాయించడం లేదని, బీసీల ఐక్యతను చాటే విధంగా పార్టీలకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన జాజుల జక్కయ్య, కార్యదర్శి మిట్ట తిరుపతి, మాలి సంఘం జిల్లా అధ్యక్షులు నాగోషే శంకర్ పటేల్, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ కుమార్, ఆసిఫాబాద్ డివిజన్ అధ్యక్షులు బొట్టుపల్లి ప్రశాంత్, మండల అధ్యక్షులు సిరికొండ సాయి కష్ణ, పీఏసిఎస్ ఉపాధ్యక్షులు రుకుం ప్రహ్లాద్ పాల్గొన్నారు.

అర్హత గల ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

- కలెక్టర్ బొర్కడే హేమంత్
- ఓటరుగా నమోదు చేసుకున్న కలెక్టర్ దంపతులు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలోని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తమ వివరాలు ఓటరు జాబితాలో నమోదు చేసుకుని ఓటు హక్కు పొందాలని కలెక్టర్ బొర్కడే హేమంత్ అన్నారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో భార్య రేవతితో కలిసి ఓటు నమోదు కోసం ఫారం 6ను బూత్ స్థాయి అధికారానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 19 వరకు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం ఉన్నందున, జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తమ వివరాలు నమోదు చేసుకుని ఓటు హక్కు పొందాలని తెలిపారు. ఓటరు నమోదు కార్యక్రమంలో జిల్లాలో ప్రథమ స్థానంలో ఉంచే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో అర్హత గల ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో కచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఆదివాసీ గిరిజనుల జీవితాల్లో మార్పేది



నవతెలంగాణ-కెరమెరి

పాలకులు మారుతున్నా నేటికీ ఆదివాసి గిరిజనుల జీవితాల్లో మార్పు కనబడడం లేదని ఆసిఫాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు అజ్మీర్ శ్యాంనాయక్ అన్నారు. శుక్రవారం కార్యకర్తలతో కలిసి ఆదివాసుల పోరుగడ్డ జోడేఘాట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆదివాసుల పోరాట యోధుడు కొమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటికీ ఎన్నో ప్రభుత్వాలు మారాయి, ఎందరో పాలకులు మారారు, అయినా ఆదివాసి గిరిజనుల జీవితాల్లో నేటికీ మార్పు కనిపించడం లేదని పేర్కొన్నారు. ఆదివాసుల అభ్యున్నతిని ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసి గిరిజనుల అభివృద్ధి కోసమే తన పదవికి రాజీనామా చేసి ప్రజాజీవితంలోకి వచ్చానని చెప్పారు. ఆదివాసుల గిరిజన జీవితాలు బాగుపడలేదని విమర్శించారు. ఆదివాసి గిరిజనుల బతుకులు బాగుపడాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. రానున్న రోజుల్లో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయేనని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కలీం, మండల అధ్యక్షుడు కుసుంరావ్, రజాక్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి కబ్జాకు యత్నం..?



నవతెలంగాణ-నస్పూర్

కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో సీసీసీ పోలీస్‌స్టేషన్‌ను అనుకొని జాతీయ రహదారికి పక్కన ఉన్న సర్వే నెం.64 ప్రభుత్వ భూమిలో కొందరు అక్రమంగా ప్రహరీని నిర్మించారు. దీంతో రెవెన్యూ అధికారులు స్పందించి ఈ నెల 16వ తేదీన ప్రహరీని కూల్చివేశారు. అధికారులు ప్రత్యక్షంగా ప్రహరిని కూల్చినప్పటికీ మళ్లీ కూల్చివేసిన ప్రదేశంలోనే ఆక్రమణదారులు ప్రహరీని నిర్మించడానికి పోల్స్ ఏర్పాటు చేసి కబ్జా యత్నం చేస్తున్నారు. ప్రభుత్వ భూమిలో అధికారుల పర్యవేక్షణ లోపించడం వల్లనే భూ ఆక్రమణదారులు ఇటువంటి దారుణానికి పాల్పడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూమిలో సూచిక బోర్డులను ఏర్పాటు చేసి భూములను పరిరక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

సీపీఎస్‌ను రద్దు చేసి ఆదర్శంగా నిలవాలి



నవతెలంగాణ-కాగజ్‌నగర్

సీపీఎస్‌ను రద్దు చేసి తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే ఆదర్శంగా నిలవాలని టీఎస్‌సీపీఎస్‌ఈయు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి రాజేష్ వనమాల అన్నారు. శుక్రవారం కాగజ్‌నగర్‌లో యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని స్థానిక నీటి పారుదల శాఖ కార్యాలయంలో నిర్వహించారు. కాగజ్‌నగర్ అధ్యక్షులు డొంగ్రి గజానన్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాజేష్ మాట్లాడుతూ దేశంలో ఇప్పటి వరకు హిమాచల్‌ప్రదేశ్, జార్ఖండ్, పంజాబ్, ఛత్తీస్‌ఘడ్, రాజస్థాన్ రాష్ట్రాలు పాత పెన్షన్‌ను అమలు చేస్తున్నాయని, తెలంగాణలో కూడా దీనిని అమలు చేసి ఆదర్శంగా నిలువాలని అన్నారు. సీపీఎస్‌ను రద్దు చేస్తే 15 వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి వస్తాయని, ప్రతీ నెలా ప్రభుత్వ వాటా షేర్ మార్కెట్‌కు వెళ్లకుండా మిగులుతుందని అన్నారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షునిగా నాగుల శ్రీనివాస్‌ను నియమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ముడిమడుగుల తిరుపతితో పాటు నీటి పారుదల శాఖ ఉద్యోగులు బాబ్జీ, షైక్ అలీం, రజాక్, ప్రసాద్, ధనుంజయ్, పాల్గొన్నారు.

27న మున్నూరు కాపు సంఘం ప్లీనరి

నవతెలంగాణ-నస్పూర్

ఆగస్టు 27న జలవిహార్ నెక్లెస్ రోడ్ హైదరాబాద్‌లో జరిగే మున్నూరు కాపు సంఘం ప్లీనరిని విజయవంతం చేయాలని తెలంగాణ మున్నూరు కాపు సంఘం యువజన రాష్ట్ర కార్యదర్శి గుర్రపు సతీష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్లీనరీలో అపెక్స్ కౌన్సిల్ చైర్మన్, రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్, రాజ్యసభ సభ్యులు, మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర, అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ పుటం పురుషోత్తం పటేల్, మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండా దేవయ్య పాల్గొననున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 40 లక్షలపైబడి ఉండి 24శాతం ఓటింగ్ కలిగి బలమైన సామాజిక వర్గంగా ఉన్న కాపులు, బిడ్డల భవిష్యత్తు కోసం విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాలలో అభివృద్ధి చెందేందుకు మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతి ఏడాది 5వేల కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలనిని డిమాండ్ చేస్తూ ప్లీనరి నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఆసిఫాబాద్ : ఈ నెల 27న ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని జలవిహార్‌లో జరిగే మున్నూరుకాపు సంఘం ప్లీనరి సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మిట్ట వెంకన్న శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య అధ్యక్షత జరిగే ప్లీనరికి జిల్లాలోని మున్నూరుకాపు సంఘం మహిళలు, యువత, రైతు, ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

బీఆర్ఎస్ వైఫల్యాలపై బీజేపీ ధర్నా

నవతెలంగాణ-ఆసిఫాబాద్



బిఆర్ఎస్ వైఫల్యాలపై బిజెపి జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్ అధ్యక్షత కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాకు బిజెపి మహారాష్ట్ర ఎమ్మెల్యే దేవరావ్ మడ్గుజి హోళే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొరల కబంధ హస్తాలలో ఇరుక్కున్న తెలంగాణ ఇబ్బందులపాలైందన్నారు. తెలంగాణ అప్పుల రాష్ట్రంగా తయారైందని ఆరోపించారు. ప్రజలు మేల్కొని ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్నాక విజయ్, నియోజకవర్గ ఇన్‌చార్జి ఆత్మారాం నాయక్, జిల్లా నాయకులు గుల్బం చక్రపాణి, శ్రీశైలం, మురళీధర్, జయరాజ్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు పెంచిన పెన్షన్, సర్టిఫికెట్ల పంపిణీ

నవతెలంగాణ - కాసిపేట

సోమగూడెం భరత్‌కాలనీ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో దివ్యాంగులకు నూతనంగా ప్రభుత్వం పెంచిన పెన్షన్ అందించడంతో పాటు దివ్యాంగుల సర్టిఫికెట్లను సర్పంచ్ ప్రమీలాగౌడ్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రమీలాగౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగులకు పెన్షన్ పెంచి అందించి అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాజలింగు, వొడ్నాల సత్యనారాయణ, శంకర్ గౌడ్, కుమ్మరి రాయమల్లు, శ్యామల లక్ష్మీ, దివ్యాంగులు పాల్గొన్నారు.

లంబాడితండా(డి)లో...

మండలంలోని లంబాడితాండ(డి) గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రభుత్వం నూతనంగా దివ్యాంగులకు పెంచిన పెన్షన్‌ను సర్పంచ్ అజ్మీర తిరుపతి నాయక్ చేతుల మీదుగా లబ్దిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంగ శ్రీకాంత్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

గర్భిణులు జాగ్రత్తలు పాటించాలి

నవతెలంగాణ-సిరికొండ



గర్భిణీలు జాగ్రత్తలు పాటించాలని పిట్టబొంగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు ప్రతాప్ నాయక్ అన్నారు. శుక్రవారం కొండాపూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు గర్భిణీలు కాన్పు అయ్యేంత వరకు జాగ్రత్తలు పాటిస్తూ, ప్రతి నెల పరీక్షలు చేసుకొవాలని సూచించారు. మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది విజయ్ కుమార్, గంగమ్మ, సూర్యకల, తుర్పబాయి, శ్యామల పాల్గొన్నారు.

రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



ఆదిలాబాద్ వాసుల చిరకాల ఆకాంక్ష అయిన రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణ పనులు ప్రారంభమైన నేపథ్యంలో శుక్రవారం బ్రిడ్జ్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే జోగురామన్న పర్యవేక్షించారు. స్థానిక ఆర్టీఓ కార్యాలయం వద్ద జరుగుతున్న పనులను మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్, ఆర్ అండ్ బీ డీఈ సురేష్‌లతో కలిసి పరిశీలించిన ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. నిర్దేశిత సమయంలో పనులను పూర్తి చేయాలనీ ఆదేశించారు. పనుల సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్రిడ్జ్ నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు సైతం సిబ్బందికి సహకరించాలని కోరారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ

నవతెలంగాణ-నిర్మల్



పట్టణంలోని నగనాయిపేట్‌లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను శుక్రవారం మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, కలెక్టర్ వరుణ్‌రెడ్డితో కలిసి శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. శ్రావణ శుక్రవారం శుభదినాన గృహ ప్రవేశం చేయడం ఆనందంగా ఉందన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మహిళల పేరుమీదే ఇస్తున్నామని అన్నారు. ఇది మహిళా సమాజానికి ఎంతో గొప్ప క్షణమని అన్నారు. ఈ ఇండ్లను ఎవరూ కూడా ఇతరులకు అద్దెకు ఇవ్వడం గాని, అమ్మడం వంటివి చేయరాదని అన్నారు. అలా చేస్తే వారి పేరు మీద ఉన్న డబుల్ బెడ్ రూమ్ పట్టా రద్దు అవుతుందని అన్నారు. కరెంటు, మంచినీరు ఇతర ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్తే త్వరితగతిన పరిష్కరిస్తారని అన్నారు. ఎవరూ కూడా సొంతగా మరమ్మత్తులు చేయడానికి ప్రయత్నించరాదని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ పథకానికి డిమాండ్ చాలా ఎక్కువగా ఉందని, స్థలం కొరత వల్ల అందరికీ సాధ్యపడదని, అలాంటి వారి కోసమే ప్రభుత్వం గృహలక్ష్మి పథకం ప్రవేశపెట్టిందని అన్నారు. ఈ పథకంలో భాగంగా సొంత జాగా ఉన్నవారికి ప్రభుత్వం రూ.3 లక్షల సాయం అందిస్తుందని అన్నారు. కలెక్టర్ వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ శ్రావణ మాసంలో శ్రావణ శుక్రవారం రోజున మీరందరూ గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ ఒక్క రోజే దాదాపుగా 1000 ఇండ్లను పంపిణీ చేయబోతున్నట్టు తెలిపారు. మొత్తం 43 బ్లాక్‌లు ఉన్నాయని, ప్రతి బ్లాక్‌కు ఒక వార్డు మెంబర్‌ని ఎన్నుకొని, ఏవైనా సమస్యలు ఉంటే వార్డు మెంబర్లకు తెలియజేస్తే వాళ్ల సంబంధిత అధికారులకు తెలియజేసే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

సర్వమతాల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సర్వమతాలకు సమ ప్రాధాన్యతను ఇస్తూ దేశంలో ఎక్కడలేని విధంగా సమగ్ర అభివృద్ధికి పాటు పడుతున్న ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే జోగు రామన్న స్పష్టం చేశారు. శుక్రవారం పట్టణంలోని శంకర్‌గూడలో కుమ్ర కులస్థుల ఆరాధ్య దైవమైన బీరప్ప ఆలయ పున్ణ నిర్మాణ పనులను శుక్రవారం ఆయన ప్రారంభించారు. రూ.47 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఆలయ పున్ణ నిర్మాణ పనులకు సంబంధించిన శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను శాలువా, పుష్పగుచ్ఛలతో ఘనంగా సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదిలాబాద్ నియోజకవర్గంలో 61 ఆలయాల అభివృద్ధి, నిర్మాణానికి గానూ రూ.11 కోట్ల 20లక్షల నిధులను కేటాయించామని తెలిపారు. భగవంతుడి పేరు చెప్పి రాజకీయాలు చేసే బీజేపీ పార్టీ ఆలయాల నిర్మాణానికి ముందుకు రావడం లేదని ధ్వజమెత్తారు. సమగ్ర అభ్యున్నతే లక్ష్యంగా కృషి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు మద్దతు తెలిపితే పూర్తిస్థాయిలో సమస్యలను పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. సనాతన హిందూ ధర్మ ప్రాశస్త్యాన్ని చాటి చెప్పేలా ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రతిపక్ష నాయకుల మాయమాటలు చెప్పి రాజకీయ పబ్బం గడుపుకునే ప్రయత్నాలు చేసి, వారి మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అలాల్ అజయ్, కౌన్సిలర్లు రఘుపతి, అశోక్ స్వామి, నాయకులు దివిటి రాజు, రాం కుమార్, ఆలయ కమిటీ సభ్యులు ఐలయ్య, పోశెట్టి పోతన్న, రాజు వెంకన్న, రాజారెడ్డి పాల్గొన్నారు.

బహుజన వీరుడు సర్దార్ పాపన్న

నవతెలంగాణ-ముథోల్



బహుజన వీరుడు సర్వాయి పాపన్న అని ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా శుక్రవారం ముథోల్ గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతి నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. నాటి పాలకుల అరాచకాలను అణిచి వేసేందుకు పుట్టిన బహుజన వీరుడని అన్నారు. ఒక కులం కోసం కాకుండా అందరి కోసం పాటుపడ్డారని అన్నారు. ఆనాటి పాలకుల అరాచకాలను అణిచివేసి అణగారిన వర్గాల పేదల కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి పోరాడారని గుర్తు చేశారు. అన్నివర్గాల వారు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలని, ప్రజాస్వామిక స్ఫూర్తితో పోరాడటం గొప్ప విషయమని కొనియాడారు. ప్రతిఒక్కరూ వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అఫ్రోజ్ ఖాన్, మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఖాలిద్, మాజీ పీఏసీఎస్ చైర్మెన్ సురేందర్‌రెడ్డి, ముథోల్ సర్పంచ్ రాజేందర్, ఎంపీటీసీలు సరళ శ్రీనివాస్‌గౌడ్, భూమేష్, గౌడ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, విట్టోలి సర్పంచ్ సత్తయ్యగౌడ్, సంఘ నాయకులు మురళిగౌడ్, అంజగౌడ్, సాయిబాబాగౌడ్, మల్లగౌడ్, నాయకులు పోతన్న యాదవ్, సంజీవ్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

దివ్యాంగులకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఉందని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. శుక్రవారం పట్టణంలోని టీటీడీసీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వం దివ్యాంగులకు పెంచిన పెన్షన్ నగదు రూ.4016లు ఈ నెల నుండే అందిస్తున్న నేపథ్యంలో వారికి పెన్షన్‌ను పంపిణీ చేశారు. అదేవిధంగా బీడీ టేకేదార్లకు సైతం అందిస్తున్న పెన్షన్‌ను పంపిణీ చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాల తీరును వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగుల ఇక్కట్లను గుర్తించి, వారి సమస్యలను పరిష్కరించాన్న ఉద్దేశంతో ప్రభుత్వం 4016 రూపాయల పెన్షన్ ను అందిస్తోందని అన్నారు. నియోజకవర్గంలో 3055 మంది అర్హులైన దివ్యాంగులకు పెన్షన్ అందుతోందని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అందరి సంక్షేమం కోసం బహత్ పథకాలకు శ్రీకారం చుడుతున్నామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డీఆర్డీఓ కిషన్, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రౌత్ మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మెన్ జహీర్ రంజాని, పట్టణ అధ్యక్షులు అజయ్‌లతో పాటు ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు పాదయాత్ర

నవతెలంగాణ-లక్ష్మణచాంద



నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకునేందుకే పాదయాత్ర చేపట్టినట్టు ఉద్యమ నాయకులు, డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు అన్నారు. శుక్రవారం నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలం బాబాపూర్, కంజర్, నర్సాపూర్, కాశిగూడ గ్రామాల్లో వస్తున్న మీ కోసం పేరుతో పాదయాత్రను ప్రారంభించారు. బాబాపూర్ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పాదయాత్ర ప్రారంబించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలు, మేనిఫెస్టోను వివరించారు. గత ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఇటు రాష్ట్రంలో బీఆర్ఎస్, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాలు ప్రజలకు చేసింది ఏమి లేదని అన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే పెన్షన్ రాదని చెప్పే బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మవద్దని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.4 వేల పెన్షన్, రెండు లక్షల రైతు రుణమాఫీ, ఎకరానికి రూ.15 పెట్టుబడి సాయం, నిరుద్యోగ భృతి అందిస్తామని తెలిపారు. స్థానిక మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి నిర్మల్ నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించలేని అసమర్ధత మంత్రి అని దుయ్యబట్టారు. నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను బీఆర్ఎస్ నాయకులు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. అధికారంలో ఉన్న బీఆర్ఎస్ వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కేంద్రం, రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, టీపీసీసీ సభ్యులు సాదా సుదర్శన్, మాజీ సర్పంచ్‌లు రామ్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఒడ్నం రాజేశ్వర్, నాయకులు నాందేడపు చిన్ను, ఈటెల శ్రీనివాస్, అట్ల రవీందర్‌రెడ్డి, సమ్మెట రవి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక...

మండలంలోని కనకపూర్ గ్రామనికి చెందిన పలువురు యువకులు, గ్రామస్తులు శ్రీహరిరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు.

ఖానాపూర్ సబ్ రిజిస్ట్రార్‌గా ఇమ్రాన్‌ఖాన్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-ఖానాపూర్



ఖానాపూర్ సబ్ రిజిస్ట్రార్‌గా ఇమ్రాన్‌ఖాన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన మహేందర్‌రెడ్డి భైంసాకు బదిలీ అయ్యారు. కాగా నూతనంగా ఇక్కడికి వచ్చిన ఇమ్రాన్‌ఖాన్ ఆదిలాబాద్ ఆడిట్ విభాగంలో విధులు నిర్వహించి, ఖానాపూర్‌కు బదిలీపై వచ్చారు. చాలా సంవత్సరాలుగా ఇక్కడ విధులు నిర్వహించిన మహేందర్‌రెడ్డి సబ్ రిజిస్ట్రార్‌ను స్థానిక డాక్యుమెంట్ రైటర్లు ఆసురి సంతోష్ కుమార్, చింతపండు రవికుమార్, పరిమి శ్రీనివాస్, పల్లికొండ జనార్దన్, పూదరి పరమేశ్వర్‌లు ఘనంగా సన్మానించారు.

పనితీరే ప్రామాణికం

- అదనపు కలెక్టర్ కుష్బూ గుప్తా



నవతెలంగాణ-బజార్‌హత్నూర్

ప్రభుత్వ ఆదేశాల మేరకు నాలుగేండ్లు పూర్తి చేసుకున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణకు పనితీరే ప్రామాణికంగా తీసుకుంటున్నట్టు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుష్బు గుప్తా అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించారు. మండలంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పనితీరుపై సంబంధిత రికార్డులను ఆమె పరిశీలించారు. జూనియర్ పంచాయతీ కార్యాదర్శుల పనితీరే వారి క్రమబద్ధీకరణకు పునాదని తెలిపారు. అంతకుముందు ఎంపీడీఓ కార్యాలయానికి విచ్చేసిన అదనపు కలెక్టర్ ఎంపీడీఓ రాధ, పంచాయతీ కార్యాదర్శులు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఈ కార్యాక్రమంలో డీఎల్పీఓ ధర్మరాణి, ఎంపీఓ మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-దిలావర్‌పూర్

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను శుక్రవారం జిల్లా మాధ్యమిక విద్యాధికారి జాదవ్ పరశురామ్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలోని ప్రతి తరగతి గదిలోని విద్యార్థులతో సెలబస్ గురించి, వివరాలు తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థి దశలో ఇంటర్మీడియట్ విద్య కీలకమని, అందుకే విద్యార్థులు కళాశాలకు ప్రతి రోజు హాజరు కావాలని పేర్కొన్నారు. ప్రతి సబ్జెక్ట్ సంబంధించిన తెలుగు అకాడమీ పాఠ్యపుస్తకాల నుంచి స్వయంగా నోట్స్ తయారు చేసుకోవాలని, సైన్స్ విద్యార్థులు ఇప్పటి నుంచే ఎంసెట్, నీట్ పరీక్షలకు సంసిద్ధం కావాలని సూచించారు. అనంతరం కళాశాల సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల సంఖ్య, టీచింగ్ డైరీలు, విద్యార్థుల అటెండెన్స్ రిజిస్ట్రార్‌లను తనిఖీ చేశారు. యూనిట్ టెస్ట్ పరీక్షల నిర్వహణ సమాచారం తెలుసుకున్నారు. కళాశాల రికార్డులను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. కళాశాలలో హాజరు శాతం పెంచడానికి ప్రతి అధ్యాపకుడు విద్యార్థుల వద్దకు వెళ్లి వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించిన విధానం బాగుందని ప్రిన్సిపాల్‌ను అభినందించారు. పాఠ్య పుస్తకాలలోని 30 శాతం సెలబస్‌ను త్వరితగతిన పూర్తి చేయడంతో అధ్యాపకులను ప్రోత్సాహించారు. ఇటీవల కాలంలో క్రమబద్దీకరణ ఫలాలు పొందిన లెక్చరర్లు మాధ్యమిక అధికారిని సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కందూరి శంకర్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

బోథ్‌లో ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యం

నవతెలంగాణ-బోథ్

బోథ్‌లో ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు ఆడే గజేందర్ అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని సొనాల మండలంలోని పార్డి(కే) గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో అభివృద్ధి, కనీస మౌలిక వసతులను కల్పించలేదని అన్నారు. బోథ్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి శూన్యమనితెలియజేశారు. క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై చాలా వ్యతిరేకత ఉందని దానికి నిదర్శనమేనని అన్నారు. అలాగే పార్డి(కే) గ్రామంలోని కాంగ్రెస్ పార్టీలో 50 మంది మహిళలు చేరారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుడాల శేఖర్, బోథ్ నియోజకవర్గ యూత్ జనరల్ సెక్రటరీ బత్తుల రమేష్, మహిళా జిల్లా కార్యదర్శి అరుణరెడ్డి, మండల మహిళా కార్యదర్శి రాధబాయి, నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, పవన్, గ్రామపటేల్ నాయకులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలి

నవతెలంగాణ-ఖానాపూర్

ఖానాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని గురువారం రాత్రి ఖానాపూర్ కౌన్సిలర్లు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్‌ను కోరారు. ఖానాపూర్ పట్టణ అభివృద్ధి ఇన్ని సంవత్సరాల నుంచి కుంటుపడిందని అధికార పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని మార్చిన నేపథ్యంలో మున్సిపల్ మంత్రి కేటీఆర్‌తో సన్నిహిత సంబంధాలున్నా జాన్సన్ నాయక్‌కు టికెట్ కేటాయించిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టణంలోని అంతర్గత రోడ్లు డ్రైనేజీల నిర్మాణాల పనులు ఇప్పటి వరకు పట్టణంలో అంతర్గతంగా ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని, వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా మంత్రి దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి పనులు రోడ్డు వెడల్పు పనులు వేగవంతం చేయాలని కోరారు. ఇందులో మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ రాజురా సత్యం, కౌన్సిలర్లు కావలి సంతోష్, కుర్మా శ్రీనివాస్, నాయకులు జన్నారం శంకర్, అమనుల్లా ఖాన్, పర్మి సురేష్, షబ్బీర్‌పాషాలు పాల్గొన్నారు.

కోటి మొక్కల వృక్షార్చణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నార్నూర్

నేడు నిర్వహించే కోటి మొక్కల వృక్షార్చణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శుక్రవారం ఎంపీడీఓ కావల రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో వెయ్యి మొక్కలు నాటే కార్యక్రమం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు అందరూ తమ తమ గ్రామాల్లో భాగస్వాములై మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మండల కేంద్రంలో ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాలలో జెడ్పీ చైర్మెన్ జనార్ధన్ రాథోడ్ హాజరవుతున్నట్టు తెలిపారు.

ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

నవతెలంగాణ-బాసర

రాష్ట్ర ఉర్దూ అకాడమీ వర్క్ బోర్డు ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన మండల ఉర్దూ ఉపాధ్యాయుడు సయ్యద్ అమిరోధీన్ శుక్రవారం జిల్లా పీఆర్‌టీయూ ప్రధాన కార్యదర్శి రమణరావు, మండల పీఆర్‌టీయూ అధ్యక్షులు కే.గంగాధర్, ప్రధాన కార్యదర్శి రవీందర్‌రెడ్డి, ఘనంగా శాలువాతో సత్కరించారు. కార్యాక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్‌బాబు, శ్రీనివాస్, అమర్నాథ్, లతీఫ్, ఫాసిల్, ఇందిరా ఉషాకిరణ్, పద్మజ్యోతి, అస్గర్, కౌసర్, శంకర్, బి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

అంత్యక్రియలకు వచ్చి విద్యుద్ఘాతంతో మృతి

నవతెలంగాణ-తాంసి

అంత్యక్రీయలకు వచ్చి శ్మశాన వాటికలో విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన ఎర్రం స్వామి అనారోగ్యంతో మృతి చెందాడు. అంత్యక్రియల్లో గ్రామస్తులతో పాటు వివిధ గ్రామాలకు చెందిన కులస్తులు సన్నిహితులు పాల్గొన్నారు. శ్మశాన వాటికకు చేరున్న తర్వాత మృతదేహనికి నీళ్ల చల్లడానికి కుండలో నీళ్ల తేవడానికి పక్కనే ఉన్న వాగులోకి తలమడుగు మండలం ఖోడద్ గ్రామానికి చెందిన మృతునికి దగ్గరి బంధువైన స్వామి(50) వాగులో దిగగా నీటిలో విద్యుత్ వైరు తెగి ఉండగా విద్యుత్ సరఫరా లేదనుకొని వైరును పక్కకు తొలగించే క్రమంలో షాక్ తగిలి అపస్మారక స్థితిలో ఉండగా, 108లో రిమ్స్‌కు తరలించగా మార్గమధ్యలో మృతి చెందాడు అంత్యక్రియాలకు వచ్చి ఇలా మృతి చెందడంతో ఒక్కసారిగా గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

ఎన్నికలకు ముందే రెవెన్యూ డివిజన్ ప్రకటించాలి



నవతెలంగాణ-బోథ్

ఎన్నికలకు ముందే రెవెన్యూ డివిజన్ ప్రకటించాలని ఐకేపీ వీఓఏల సంఘం మండలాధ్యక్షుడు ఎస్ స్వామి అన్నారు. మండల కేంద్రంలో కొనసాగుతున్న రెవెన్యూ డివిజన్ ఏర్పాటు రిలే నిరాహారదీక్షలు శుక్రవారం నాటికి 41వ రోజుకు చేరాయి. ఈ రిలే దీక్షలకు ఐకేపీ వీఓఏలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఎస్.స్వామి మాట్లాడుతూ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు ప్రకటనను ప్రభుత్వం ఎన్నికలకు ముందే ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐకేపీ వీఓఏలు మండల అధ్యక్షులు ఎస్.స్వామి, కార్యదర్శి పవార్ శ్యాంరావ్, కోశాధికారి ఎం.శ్రీనివాస్, ఆత్రం దేవిదాస్, జాదవ్ దత్తు పాల్గొన్నారు.

అన్నాభావు సాఠే జయంతిని విజయవంతం చేయాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సాహిత్య సామ్రాట్ అన్నాభావు సాఠే జయంతిని ఈనెల 30న నిర్వహించనున్న నేపథ్యంలో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. శుక్రవారం పట్టణంలోని తన నివాసంలో అన్నభావు సాఠే అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి కార్యక్రమ గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నభావు సాఠే 103వ జయంతి వేడుకలతో పాటు భవన నిర్మాణ పనులను సైతం ప్రారంభించనున్నట్టు తెలిపారు. అన్నాభావు సాఠే మనుమడు సచిన్ సాఠే కార్యక్రమంలో పాల్గొననున్నారని పేర్కొన్నారు. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కాంబ్లే ఉద్దవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మెట్టు ప్రహ్లాద్, నాయకులు యూనుస్ అక్బాని, మాధవ్, వాసుదేవ్, సంబాజీ, అర్జున్, జ్ఞానోబా, డీకే నాందేవ్ పాల్గొన్నారు.

నార్నూర్ : అన్నాభావు సాఠే జయంతిని మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా మండల కేంద్రంలోని రహదారి గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక సర్పంచ్ గజానంద్ నాయక్, దళిత నాయకులు జెండా ఆవిష్కరించి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అన్నాభావు సాఠే రచనలు ప్రపంచవ్యాప్తంగా పరిచయంలో ఉన్నాయని యువకులు మహానుభావులను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న దళితుల ఎదుర్కొంటున్న సమస్యలపై కలిసి ప్రభుత్వంతో పోరడుదామని అన్నారు. తన సహాయ సహకారాలు పంచాయతీలో అన్ని వర్గాల ప్రజలకు ఎప్పుడు ఉంటాయని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ వక్ఫ్ బోర్డ్ చైర్మెన్ యూనుస్ అక్బాని, ప్యాక్స్ ఇన్‌చార్జ్ చైర్మెన్ సురేష్ ఆడే, దళితరత్న, అన్నాభావు సాఠే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నర్సింగ్ మోరే, కోఆప్షన్ సభ్యులు దస్తగిర్, బీసీ సంఘం జిల్లా నాయకులు పుష్కర్ జ్ఞానోబా, ఉద్దవ్ కాంబ్లే, తుకారాం జాదవ్, అన్నాభావు సాఠే మండల అధ్యక్షుడు కోర్రల మహేందర్, భట్లాడే సూర్యకాంత్, సయ్యద్ ఖాసిం, జివాలే రాము, గాయక్వాడ్ డిగాంబర్, జాకీరుల్లా ఖాన్, బాబా ఖాన్, భానుదాస్ వాగ్మారే, మాజీ ఎంపీటీసీ రాథోడ్ రమేష్, మహేందర్ దుర్గే, చంద్రశేఖర్, షేక్ హుస్సేన్ పాల్గొన్నారు.

కేసీఆర్ హటావో తెలంగాణకో బచావో

నవతెలంగాణ-తలమడుగు

కేసీఆర్ హటావో తెలంగాణ కొ బచావో అని మహారాష్ట్ర గడ్చిరోలి ఆర్‌మూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కృష్ణ ఘజ్బె అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీజేపీ అసెంబ్లీ ప్రవాస్ యోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టమని, తెలంగాణ రాష్ట్రానికి నిధులను మంజూరు చేస్తే వాటిని వారి సొంత అవసరాలకు బీఆర్ఎస్ నాయకులు వాడుకున్నారని తెలిపారు. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణకు విలువ లేకుండా చేస్తున్న కేసీఆర్‌కి సమయం దగ్గర పడిందని అన్నారు. మరి కొద్ది రోజుల్లో అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో రాష్ట్రంలో బీజేపీ జెండా ఎగరబోతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగులకు వేతనాలు ఇవ్వకుండా నిరుద్యోగులకు, ఉద్యోగాలు ఇవ్వకుండా ఇచ్చిన నోటిఫికేషన్లను పేపర్లు లీకులు చేస్తూ ప్రజలను తప్పుతో పట్టిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ పాలనలో, మిషన్ భగీరథ నీళ్ళ రాలేదని అన్నారు. అనంతరం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్ల రత్నాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ బీఆర్ఎస్ అవినీతి పాలన, కుటుంబ పాలనలో రాష్ట్రం అప్పుల పాలైందని అన్నారు. ఈ రాక్షస పాలన పోయి రామరాజ్యం రావాలంటే ప్రజలందరూ బీజేపీకి పట్టం కట్టాలని వారు కోరారు. అనంతరం లింగి వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, బిస్కెట్ ప్యాకెట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇన్‌చార్జీ సూర్యకాంత్ గిత్తే, అడె మానాజి, సాకటి దశరథ్, బాబా రావు, శేఖర్, బాబారావు పటేల్, మండల అధ్యక్షులు భువనగిరి స్వామి, సోమ ప్రవీణ్‌రెడ్డి దేవన్న, దనంజయ, అశోక్, మనోహర్‌రెడ్డి, శ్రీకాంత్, శ్రీనివాస్, అశోక్, సుభాష్, నర్సారెడ్డి, నవీన్, విజయ్, రవీంద్ర, రవి, కైలాస్, సీనియర్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్

శనివారం 26 ఆగస్టు 2023

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-బోథ్



మండలంలోని దన్నూర్(బి) గ్రామానికి చెందిన ముస్కు రాజేశ్వర్‌రెడ్డి భార్య ముస్కు ఇందిర ఇటీవల గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సంజీవ్‌రెడ్డి, రైతు అధ్యక్షుడు జగన్‌రెడ్డి, బోథ్ సర్పంచ్ సురేందర్, వైస్ ఎంపీపీ లింబాజీ, తలమడుగు మండల కన్వీనర్ తోట వెంకటేష్, నాయకులు సత్యనారాయణ, రమేష్ పాల్గొన్నారు.

అందుబాటులోకి నియోనాటల్ కేర్ అంబులెన్స్ సేవలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పుట్టిన బిడ్డ నుంచి 30రోజుల పసికందు వరకు ఆరోగ్య సమస్యలపై తక్షణమే స్పందించేలా జిల్లాలో నియోనాటల్ కేర్ అంబులెన్స్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జిల్లాకు ఒక నియోనాటల్ కేర్ అంబులెన్స్‌ను మంజూరు చేయడంతో శుక్రవారం ఈ నూతన అంబులెన్స్ ను రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, వైద్యులు అశోక్, అనంతరావులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో 108 కోఆర్డినేటర్ తిరుపతి, సిబ్బంది రహేమాన్, మేఘ శ్యామ్‌రెడ్డి ఉన్నారు.



బీఆర్ఎస్ కార్యవర్గంలో పలువురికి పదవులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

బీఆర్ఎస్ కార్యవర్గంలో పలువురు నాయకులకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే జోగు రామన్న పదవులు కేటాయిస్తూ శుక్రవారం నియామక పత్రాలు అందజేశారు. బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షులుగా విజ్జగిరి నారాయణ, జిల్లా కార్యదర్శిగా సయ్యద్ సాజిదోద్దీన్, ఆదిలాబాద్ తాలూకా కార్యదర్శిగా షేక్ పర్వీన్ ఫెరోజ్, ఆదిలాబాద్ పట్టణ కార్యదర్శిగా కగ్గిని కరుణలను నియమించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టనున్న నాయకులు పార్టీని మరింత పటిష్టపరిచేందుకు కృషి చేయాలనీ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల తీరును క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.

జోహార్‌పూర్ గ్రామంలో గృహలక్ష్మి సర్వే



నవతెలంగాణ-లోకేశ్వరం

మండలంలోని వాస్తాపూర్, జోహార్‌పూర్ గ్రామాలలో గృహలక్ష్మి పథకం కింద మొత్తం 72 దరఖాస్తులు రావడం జరిగిందనీ, సర్పంచ్ ఎర్రవ్వ దిగంబర్ తెలిపారు. శుక్రవారం తహసీల్దార్ మోతిరాం, ఆర్ఐ, పంచాయతీ సెక్రటరీల పర్యవేక్షణలో ఇంటింటి సర్వే ద్వారా అసలైన లబ్దిదారులను గుర్తిస్తున్నట్టు ప్రతి దరఖాస్తుదారుని ఇంటింటికి తిరుగుతూ వివరాలు సేకరిస్తూ దరఖాస్తుదారుల వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో తెలుసుకుంటూ సర్వే చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, సెక్రటరీ సృజన, బీఆర్ఎస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిరుమని దిగంబర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు గజమాలతో సన్మానం

నవతెలంగాణ-ముథోల్

బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ ముథోల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా విఠల్‌రెడ్డి పేరును ఖరారు చేసిన నేపథ్యంలో శుక్రవారం ముథోల్ మండల బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అఫ్రోజ్‌ఖాన్, మాజీ ఎంపీటీసీ పోతన్న యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేని క్యాంపు కార్యాలయంలో కలిసి ఘనంగా గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడుతూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి చేస్తున్న సేవలను దృష్టిలో ఉంచుకొని ఆయనకు మరోమారు టిక్కెట్టు కేటాయించడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. విఠల్‌రెడ్డిపై సీఎం కేసీఆర్ పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా రానున్న ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేసి ఎమ్మెల్యేగా విఠల్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సరళ శ్రీనివాస్‌గౌడ్, కోఆప్షన్ సభ్యులు మాగ్దూమ్, నాయకులు మోహన్ యాదవ్, నితిన్‌గౌడ్, సాయిబాబా, ప్రవీణ్ ఉన్నారు.

సీసీ రోడ్డు పనులకు భూమిపూజ

నవతెలంగాణ-బోథ్

పట్టణంలోని స్థానిక న్యూకాలనీలో శుక్రవారం స్థానిక సర్పంచ్ సురేందర్ యాదవ్ సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా నూతన పనులను ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణానికి ఉపాధి హామీ పథకం నిధుల నుంచి పనులు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఎన్నడు లేని విధంగా బోథ్ పట్టణంలోని పలు సమస్యలను పరిష్కరించుకోవడంతో పాటు అభివృద్ధిలో ఎక్కడ తగ్గకుండా అన్ని వర్గాల ప్రజలను కలుపుకుంటూ ముందుకు సాగడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు తాహేర్ బిన్ సలాం, ఉప సర్పంచ్ కట్ట పల్లవి భూమేష్, ఎంపీటీసీ షేక్ రజియా బేగం, వార్డు సభ్యుడు తుకారాం, లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి అంజయ్య, నాయకులు రాకేష్, సురేందర్, సోలంకి సత్యనారాయణ పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో ఆర్టీసీ గమ్యం యాప్‌పై అవగాహన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు, అధ్యాపకులకు ఆర్టీసీ గమ్యం యాప్ గురించి అవగాహన కల్పించారు. ఆర్టీసీ అధికారుల సూచన మేరకు ఈ అవగాహన కార్యక్రమం చేపడుతున్నట్టు వీటీపీఐఎస్ ఇన్‌చార్జి సి.సతీష్ తెలిపారు. వారికి గమ్యం యాప్‌ను డౌన్‌లోడ్ చేయించడమే కాకుండా ఆర్టీసీ సంస్థ అందిస్తున్న రాయితీలను వివరంగా తెలియజేశారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఒకరి మృతి

నవతెలంగాణ-బోథ్

ద్విచక్ర వాహనం అదుపు తప్పి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని కనుగుట్ట గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కనుగుట్ట గ్రామానికి చెందిన సుంకరి శ్రీనివాస్(32) గురువారం సొనాల నుంచి రాత్రి స్వగ్రామం కనుగుట్ట వస్తుండగా సాకేర, కౌట(బి) గ్రామ సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెట్టుకు ఢీ కొట్టి అక్కడి అక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య ఉంది. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రాము తెలిపారు.

నూతన ఎస్ఐకి సన్మానం

నవతెలంగాణ-నార్నూర్

గాదిగూడ మండల కేంద్రంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై మహేష్‌ను శుక్రవారం దళిత నాయకులు మోటేరావ్ అనిల్ శాలువాతో సన్మానించారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. సన్మాన కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు ఉన్నారు.

ప్రజలకు ఉపయోగపడని పథకాలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలంగాణ రాష్ట్ర వైఫల్యాలకు వ్యతిరేకంగా శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో ఛలో కలక్టరేట్ కార్యక్రమాన్ని చేపటారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మహారాష్ట్ర ఆర్ణి ఎమ్మెల్యే సందీప్ దుర్వే జిల్లా బీజేపీ అధ్యక్షులు పాయల్ శంకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టమని తెలంగాణ రాష్ట్రానికి నిధులను మంజూరు చేస్తే వాటిని వారి సొంత వసరాలకు బీఆర్ఎస్ నాయకులు వాడుకున్నారని అన్నారు. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణకు విలువ లేకుండా చేస్తున్న కేసీఆర్‌కి సమయం దగ్గర పడిందని మరి కొద్ది రోజుల్లో అసెంబ్లీ ఎన్నికల్లో, పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ జెండా ఎగరబోతుందని తెలియజేశారు. రాష్ట్రంలో ఏ ఒక్క కుటుంబం కూడా స్వతంత్రంగా బ్రతకలేకపోతుందని, ఉద్యోగులకు వేతనాలు ఇవ్వకుండా, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా, ఇచ్చిన నోటిఫికేషన్లను పేపర్లు లీకు చేస్తూ ప్రజలను అరిగొస పెడుతున్నదన్నారు. కార్యక్రమంలో నాయకులు లాలా మున్నా, జోగు రవి, ఆకుల ప్రవీణ్ సోమ రవి, రాజేష్, రఘుపతి, కృష్ణ యాదవ్, లోక ప్రవీణ్‌రెడ్డి, విజయ్, దినేష్ మటోలియ, జ్యోతి, దత్త బ్రహ్మానంద్, వేదవ్యాస్, ముకుంద్, నవీన్ అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు ఆశాల సమస్యలు పరిష్కరించాలని ధర్నా



నవతెలంగాణ-నిర్మల్

ఆశా కార్యకర్తలకు నిర్ణిత వేతనం రూ.18వేలు ఇచ్చేవరకు పోరాటం ఆపేది లేదని, తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహిస్తామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ అన్నారు. శుక్రవారం సీఐటీయూ కార్యాలయంలో ఆశా వర్కర్స్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఆశా కార్యకర్తలకు నిర్ణిత వేతనం రూ.18వేలు, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, ప్రమాద బీమా సౌకర్య కల్పించాలని అన్నారు. ఆశా కార్యకర్తలు అనేక పని ఒత్తిడి తట్టుకొని, నిత్యం సేవలు అందిచటంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అవార్డులు, రివార్డ్‌లు పొందారని అన్నారు. కనీస వేతనం నిర్ణయం చేయాలని ఆందోళన చేస్తుంటే నిర్లక్ష్యం వహిస్తూ, అందరిని రోడ్ మీద పడి వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం వచ్చేవరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు. అలాగే 29న ఎమ్మెల్యే కార్యాలయాల ఎదుట ధర్నా కార్యక్రమం చేస్తామని తెలియజేశారు. ప్రభుత్వం వెంటనే చర్చించి, నిర్ణయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు చంద్రకళ, జిల్లా ఉపాధ్యక్షురాలు విజయ, ఇంద్రమల, సుగుణ, జ్యోతి, సులోచన, భాగ్య, విజయ పద్మ, విజయ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వీఆర్ఏలకు న్యాయం చేయాలి

● ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-నిర్మల్



వీఆర్ఏలకు న్యాయం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు సునారికారి రాజేష్, జిల్లా కార్యదర్శి హరిత అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఇటీవల వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేయడంతో వారికి కనీస భద్రతా లేని శాఖలలో కేటాయించిన నిర్ణయం వెనక్కి తీసుకోవాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఉద్యోగుల అభిప్రాయం తీసుకోక వారికి ఎలాంటి అవకాశం ఇవ్వకుండా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల చాలా నష్టం జరుగుతుందన్నారు. ఉద్యోగుల సర్వీసు (సినియార్టీ) ప్రకారం ఎక్కడ పరిగణనలోకి తీసుకోక పోవడంతో తమ సీనియారిటీ లేకుండా పోతుందన్నారు. విద్య అర్హతలను బట్టి ప్రభుత్వ శాఖలలో కేటాయించాలన్నారు. కానీ అలాంటి పరిగణలోకి తీసుకోకపోవడంతో ఇబ్బంది కలుగుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే పునరాలోచించాలని అన్నారు. ప్రస్తుతం మిషన్, భగీరథ, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ ఇచ్చిన వారిని ఇతర ప్రభుత్వ రంగాలలో సర్దుబాటు చేయాలని, సీనియారిటీని పరిగణనలోకి తీసుకొని పేస్కేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షులు భూక్య విలాస్, నువ్వుల రాజన్న, వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షులు నల్ల నర్సయ్య, రాజన్న, భీమరాజు, రాజమౌళి, కాల్వపాశం భూమన్న, రాధ, షేక్ అబ్దుల్, భూమేష్, గంగాధర్, పి.ముత్యం, క్యాతం ఆశన్న, ఎం.రవి పాల్గొన్నారు.

ముధోల్ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు ప్రారంభం



నవతెలంగాణ-ముథోల్

ముధోల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.సుధాకర్ పేర్కొన్నారు. ఇటీవల కాలంలో నూతనంగా ముధోల్‌లో నూతన డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేస్తూ, ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి, ఎమ్మెల్యే విఠల్‌రెడ్డికి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కళాశాలలో ఇప్పటివరకు ఏ కళాశాలలో అడ్మిషన్లు పొందని విద్యార్థులు, ఈనెల 28 నుంచి సెప్టెంబర్ 4 తారీకు వరకు దోస్త్ స్పెషల్ డ్రైవ్ ద్వారా రూ.400లు కట్టి చివరి అడ్మిషన్ల కొరకు అప్లై చేసుకోవాల్సిందిగా సూచించారు.ముధోల్ ప్రాంత ప్రజలకు ఈ కళాశాల ఏర్పాటు కావడం హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు తీసుకొని ఈ కళాశాల ఏర్పాటు సార్థకతను నిలుపుకుంటూ, కళాశాలను అభివృద్ధికి స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు, విద్యార్థులు, మేధావులు అందరు సహకరించాలని కోరారు. కళాశాల పరిసరాలను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అఫ్రోజ్ ఖాన్‌తో కలిసి పరిశీలించారు. వివరాలకు విద్యార్థులు 9908393217 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

అడహక్ పదోన్నతులు కల్పించాలి

● టీయూటీఎఫ్ డిమాండ్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



బదిలీల కేసు ఇప్పట్లో తేలేలా కనిపించడం లేదని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కనీసం అడహక్ పదోన్నతులైన కల్పించాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీయూటీఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ లచ్చిరాం డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సంఘ భవనంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయులకు గత 8సంవత్సరాలుగా పదోన్నతులు, 5 సంవత్సరాలుగా బదిలీలు లేవని పాఠశాలల్లో విషయనిపుణుల కొరతతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. గతంలో విడుదల చేసిన బదిలీలు, పదోన్నతుల జీఓను రద్దుచేసి, పదోన్నతుల కొరకు నూతనంగా జీఓ జారీచేయాలని కోరారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లేక విద్యావ్యవస్థ కుంటుపడుతోందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదిరి ఎంఈఓ-1, ఎంఈఓ-2 పోస్టులు సృష్టించి పదోన్నతులు కల్పించాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వం వెంటనే కల్పించుకొని డిప్యూటీ ఈఓ, డైట్ లెక్చరర్, హెచ్ఎం, స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. గత పీఆర్సీ కాలం జూన్‌తో ముగిసినందున వెంటనే నూతన పీఆర్సీ కొరకు కమిటీని నియమించాలని అన్నారు. కమిటీ రిపోర్టు వచ్చేంతవరకు ఐఆర్ ఇవ్వాలని కోరారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను విడుదల చేయాలన్నారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, 317 జీఓ బాధితులకు న్యాయం చేయాలని, స్పౌజ్ ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలని పేర్కొన్నారు. ఎయిడెడ్, కేజీబీవీ, మోడల్ స్కూల్, గురుకుల ఉపాధ్యాయులకు ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు. సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.శ్రీకాంత్, ఎం.జలందర్‌రెడ్డి తలమడుగు, తాంసి, భీంపూర్ ఇంద్రవెల్లి, ఇచ్చోడ, బజార్‌హత్నూర్, మావల, ఆదిలాబాద్ రూరల్, ఆదిలాబాద్ అర్బన్, మండల అధ్యక్ష కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గంగినేని రామారావు, బలిరామ్ పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికలో పారదర్శకత పాటించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు-2023 ఎంపిక ప్రక్రియలో అన్ని అర్హతలు ఉండి విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ఇతరులకు స్ఫూర్తినిచ్చే ఉపాధ్యాయులనే ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేయాలని, ఎలాంటి ఒత్తిళ్ల, పైరవీలకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేసి ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేయాలని తపస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సునీల్, కృష్ణ కోరారు. ఈ విషయమై శుక్రవారం డీఈఓ ప్రణీతను కలిసి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికలో కేజీబీవీ, మోడల్ స్కూల్‌లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు కూడా అవకాశం కల్పించాల్సిందిగా కోరారు.



ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్‌ను కలిసిన ఎంపీపీ

నవతెలంగాణ-బోథ్

మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో శుక్రవారం బీఆర్ఎస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్‌ను శుక్రవారం ఎంపీపీ తుల శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మెన్ కదం ప్రశాంత్, ఆత్మ చైర్మెన్ మల్లెపూల సుభాష్, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు బందారు శ్రీధర్‌రెడ్డి, అలాగే వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే ఆయనను సన్మానించి, పుష్ప గుచ్ఛాన్ని అందించారు. కార్యక్రమంలో నాయకులు, యువకులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

నవతెలంగాణ-సిరికొండ

మండలంలోని వాయిపేట్, కుంటగూడ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను శుక్రవారం తహసీల్దార్ ప్రవీణ్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో కావాల్సిన వసతుల గురించి, తాగునీరు, వికలాంగుల కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ గణేష్, గంగాధర్ పాల్గొన్నారు.

రోడ్లపై పశువులను వదిలితే యజమానిపై చర్యలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ పట్టణంలోని రోడ్ల మీదికి ఎవరైనా పశువులను వదులుతే ఆ యజమానిపై తగు చర్యలు తీసుకుంటూ రోడ్లపై ఉన్న పశువులను మున్సిపాలిటీకి దూరంగా ఉన్న గోశాలకు తరలించడం జరుగుతుందని కమిషనర్ శైలజ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విషయాన్ని పశు యజమానులు ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని ఇదే చివరి అవకాశం తెలిపారు. ఇప్పటికే పలుసార్లు చెప్పినప్పటికీ మార్పు లేనందున ఇకపై రోడ్లపై పశువులను వదిలితే చర్యలు తప్పవని పేర్కొన్నారు.

క్రీడా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈనెల 29న ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శని స్టేడియంలో నిర్వహించే జాతీయ క్రీడా దినోత్సవంలో జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు హాజరుకావాలని జిల్లా విద్యాశాఖాధికారి ప్రణీత శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో జాతీయస్థాయిలో రాణించిన క్రీడాకారులను సన్మానించడంతో పాటు, ధ్యాన్‌చంద్ విగ్రహావిష్కరణ, కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

టీడీపీ పట్టణాధ్యక్షుడిగా ఎండీ రఫీక్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ పట్టణ తెలుగుదేశం పార్టీ నూతన కమిటీని జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీ పట్టణ అధ్యక్షులుగా ఎండీ రఫీక్, ప్రధాన కార్యదర్శిగా తుమ్మల చంద్రయ్య నియమితులయ్యారు. నూతనంగా నియమితులైన వీరికి పలువురు అభినందనలు తెలిపారు. ఆదిలాబాద్ నియోజకవర్గంలోని మిగతా మండలాలలో కమిటీలను త్వరలోనే వేయడం జరుగుతుందని ఈ సందర్భంగా పార్టీ ఇన్‌చార్జ్ అల్లూరి రాజారెడ్డి తెలిపారు.

న్యూట్రీషన్ కిట్ల పంపిణీ

నవతెలంగాణ-నార్నూర్

మండల కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిలో శుక్రవారం బాలింతలకు డాక్టర్ రాంబాబు ఎనిమిది మందికి కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వైద్యారోగ్య శాఖా ఆధ్వర్యంలో అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వాస్పత్రిలో వచ్చి వైద్యం తీసుకోవాలని కోరారు. వారి వెంట హెచ్ఈఓ నాందేవ్, హెల్త్ సూపర్‌వైజర్ సత్తవ్వ, వైద్య సిబ్బంది ఉన్నారు.

నూతన తహసీల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ-సిరికొండ

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ ప్రవీణ్‌ను తహసీల్దార్ కార్యాలయంలో మండల బీఆర్ఎస్ నాయకులు శాలువాతో సన్మానించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శంకర్ నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాలాజీ, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు అశోక్, సొంపల్లి ఎంపీటీసీ సూర్యకాంత్, కదం సూర్యకాంత్, ఈశ్వర్ పాల్గొన్నారు.

కంది శ్రీనివాస్‌రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేత

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ కాంగ్రెస్ నాయకులు కంది శ్రీనివాస్‌రెడ్డిపై డీసీసీ వేసిన సస్పెన్షన్ ను టీపీసీసీ ఎత్తివేసింది. ఈ మేరకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో కంది శ్రీనివాస్‌రెడ్డి అభిమానులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని ప్రజాసేవా భవన్‌లో సమావేశమై టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డికి, ఉత్తర్వులు జారీచేసిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో గిమ్మ సంతోష్, షకీల్, కిజర్ పాషా, రాజ్ మొహమ్మద్, కొండూరి రవి, మోసిన్ పటేల్, షేక్ మన్సూర్, మానే శంకర్ ఉన్నారు.

గిరిజన గ్రామాన్ని చూడని ఎమ్మెల్యే

నవతెలంగాణ-సిరికొండ

ఎన్నికల్లో గెలిచి అయిదు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటి వరకు కుంటగూడ గిరిజన గ్రామాన్ని ఎమ్మెల్యే సందర్శించక పోవడం సిగ్గుచేటని బోథ్ నియోజక వర్గ నాయకుడు, పీసీసీ సభ్యులు వన్నెల అశోక్ అన్నారు. శుక్రవారం మండలంలోని కుంటగూడ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు కనీసం గ్రామానికి వెళ్లేందుకు రోడ్డు, వైద్య సదుపాయాలు, కరెంట్ సౌకర్యాలు లేకపోవడం సిగ్గు చేటని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే పల్లెల అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంచం లక్ష్మణ్, జెల్ల సతీష్, రమేష్, ఇమామ్, ప్రవీణ్ రెడ్డి, ఛిత్రు, సర్పంచ్ గంగారాం పాల్గొన్నారు.

అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే జోగు రామన్నకు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రాన్ని అందజేసి, శాలువా, పుష్పగుచ్ఛలతో ఘనంగా సత్కరించారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయడంతో పాటు ఇతరత్రా సమస్యలను పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అవుట్ సోర్సింగ్ జేఏసీ నాయకులు స్వామి, బండ శ్రీను, పుల్లూరి రవి, రాకేష్, దయానంద్, తిరుపతి, సారయ్య, రాజు, శైలెందర్ గౌడ్, వెంకటేష్, ఫిరోజ్, జ్ఞానేదంర్, శివ, మహేందర్ ఉన్నారు.